# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును


ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 268 | హైదరాబాద్ | శుక్రవారం 14 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


# అప్పుల కుప్పగా తెలంగాణ




- విభజనకు ముందు..తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇదీ..
- రాజ్యసభలో ప్రత్యేక ప్రకటన చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- ఏ పార్టీని తప్పుపట్టడం లేదని వ్యాఖ్య
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యం ఇచ్చామని వివరణ
- ఏ రాష్ట్రం పట్ల మా ప్రభుత్వం వివక్ష చూపడంలేదని స్పష్టీకరణ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్య వస్థపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాత అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. కేం ద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏ రా ష్ట్రం పట్ల వివక్ష చూపదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని విపక్షాలు చేస్తు న్న విమర్శలపై ఆమె స్పందించారు. తెలంగా ణ మిగులు బ డ్జెట్ రాష్ట్రంగా ఉంటే ఇప్పుడు అప్పుల కుప్పగా మా ర్చార న్నారు. రాజ్యసభలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కేంద్ర ఆ ర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించారు. ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉందని, కానీ ఇప్పుడు అది అప్పు ల కుప్పగా త యారైందని తెలిపారు. తాను ఏ పార్టీని తప్పు పట్టడం లేదని, ఇం దిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టే షన్ ఏర్పాటు చేసింది మోడీ ప్ర భుత్వం అని,

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



- మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేయడం
- రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం కీలక నిర్ణయం
- కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్
- తదుపరి సీఎం అభ్యర్థి ఎంపికపై బీజేపీలో కుదరని ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో కేంద్రం గురువారం రాష్ట్రపతి పాలన విధించింది. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 9న సీఎం బీరేన్ సింగ్ రాజీనామా సమర్పించటం, ఆ వెంటనే గవర్నర్ నివేదిక రాష్ట్రపతికి చేరటం వెంట వెంటనే జరిగిపోయాయి.

## ఈ రోజు చాలా ముఖ్యమైనది!



- ప్రతీకార సుంకాలు ఉంటాయి
- మోదీతో భేటీకి ముందు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య
- ఇరువురు నేతల మధ్య సుంకాలపై చర్చ?
- ఎలాన్ మస్క్, తులసీ గబార్డ్‌తో మోదీ భేటీ
- చదువుకోండి.. పని చేసుకోండి!
- భారతీయ విద్యార్థులకు యూకే ఆహ్వానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 13: ప్రధాని మోదీతో భేటీకి కొద్ది గంటల ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియాలో పెద్ద బాంబ్ పేల్చారు! ప్రతీకార రుసుములపై తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో కీలక పోస్ట్ చేశారు. "మూడు వారాలు గొప్పగా నడిచాయి. కానీ, ఈ రోజు మరింత ముఖ్యమైనది. ప్రతీకార రుసుములపై నిర్ణయం ఉంటుంది.



మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో శేరిలింగంపల్లి ఎంఎల్‌ఏ అరికెపూడి గాంధీ, మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులు

## వక్ఫ్ బిల్లుపై రభస

- నిరసనల మధ్య రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం
- జెపిసి నివేదికలోని తమ అసమ్మతి నోట్‌లను తొలగించారంటూ విపక్ష సభ్యుల నిరసన
- ఎలాంటి మార్పులు, చేర్పులు చేయకుండా నివేదికను యథాతథంగా ప్రవేశపెట్టామంటూ కేంద్ర మంత్రులు కిరణ్ రిజుజు, భూపేందర్ యాదవ్ వాదన
- మధ్యాహ్నానికి సభ వాయిదా తిరిగి ప్రారంభమైనా అదే సీన్
- అసమ్మతి నోట్‌లతో కూడిన అనుబంధాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం మంత్రులు
- సభను తప్పుదారి పట్టించారంటూ ప్రతిపక్షాల ఆగ్రహం

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసి నివేదికను గురువారం రాజ్యసభలో కేంద్రం ప్రవేశ పెట్టింది. ఈ నివేదికను విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. తమ అసమ్మతి నోట్‌ల లోని కొన్ని భాగాలను తొలగించారని విపక్షాలు ఆరోపించాయి. ఎగువ సభ నుంచి వాకౌట్ చేశాయి. తర్వాత జేపీసీ ఛైర్మన్ దానిని లోక్‌సభ ముందుకు తీసుకువచ్చారు. దిగువ సభలోనూ అవే నిరసనలు వ్యక్తం అయ్యాయి. దీనిపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. అసమ్మతి నోట్‌లను చేర్చడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వెల్లడించారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును కాంగ్రెస్ , టిఎంసి, ఎంఐఎం, ఎస్‌పి సహా మిగతా ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించాయి.



తెలుగుదేశం పార్టీ జేడీయు, అన్నాడిఎంకె పార్టీలు సమర్థించాయి. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లుగురించి మాట్లాడుతూ ఈ బిల్లుకు మతస్వేచ్ఛలో జోక్యం లేదన్నారు. ముస్లిం మహిళలు, పిల్లలకు ఉపయోగపడుతుందని చెప్పారు. దీనివల్ల ఎవరి హక్కులు తీసివేయబడవని, వక్ఫ్‌బోర్డ్ ల సమాచారాన్ని కంప్యూటరైజ్ చేస్తామని వివరించారు. అయితే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

## హైదరాబాద్ ఇక ఏఐబాద్

- తెలంగాణతో చేతులు కలిపిన మైక్రోసాఫ్ట్, గూగుల్
- 500 బడుల్లో 50 వేల మందికి ఏఐ పాఠాలు
- 50 వేల ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐ శిక్షణ!
- డేటా సెంటర్లలో 15వేల కోట్ల పెట్టుబడులు
- ప్రకటించిన మైక్రోసాఫ్ట్ యాజమాన్యం
- వ్యవసాయం, ట్రాఫిక్‌లో గూగుల్ ఏఐ అండ
- డిజిటల్ డివైడ్ తగ్గించడంతో సాయం
- ఒకే రోజు ఇరు కంపెనీల భారీ ప్రణాళికలు
- ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో ఒప్పందాలు
- భవిష్యత్తు అంతా కృత్రిమ మేధదే
- టెక్నాలజీలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
- మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో సీఎం

ప్రపంచగతిని మార్చబోతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో తెలంగాణ విద్యార్థులు, పరిశ్రమల్లో నిపుణులు, ప్రభుత్వ అధికారులు మొత్తం 1.2 లక్షల మందికి శిక్షణ ఇచ్చే బృహత్తర కార్యక్రమానికి ముందడుగు పడింది. అంతేకాకుండా రాష్ట్రంలో వ్యవసాయం, ట్రాఫిక్ రంగాల్లో భారీఎత్తున ఏఐని వినియోగించేందుకు మార్గం సుగమం అయ్యింది. ఇందుకు సంబంధించి ఆయా రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐలో శిక్షణ, సాంకేతిక సహకారం అందించేందుకు రెండు ప్రపంచ దిగ్గజ ఐటీకంపెనీలు మైక్రోసాఫ్ట్, గూగుల్ సిద్ధమయ్యాయి. ఈ మేరకు రెండు కంపెనీలతో గురువారం రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నిర్మించిన భవనం ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక ఒప్పందం కుదరగా, టీ హబ్‌లో ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగిన మరో కార్యక్రమంలో గూగుల్‌తో మరో ఒప్పందం చేసుకున్నారు.

మైక్రోసాఫ్ట్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఏఐ ఫౌండేషన్ అకాడమీని ప్రారంభించాయి. ఈ భాగస్వామ్యంతో తెలంగాణలో 500 ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధపై పాఠాలు బోధించనున్నారు. మైక్రోసాఫ్ట్ సహకారంతో గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించనున్నాము.

-సిఎం రేవంత్‌రెడ్డి

# అప్పుల కుప్పగా తెలంగాణ

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎరువు ల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 ల క్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచామని, నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోడీదేనన్నారు. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్ అన్నారు. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసినందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆమె వెల్లడించారు. వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గుర్తు చేశారు. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామ్ని, బీబీనగర్ లో ఎయిమ్స్ ఏర్పాటు చేశామని వివరించారు. 2605 కిలోమీటర్ల జాతీయ రహదారులను వేశామని, భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు ఏర్పాటు చేశామన్నారు.

రూ.5,337 కోట్ల రూపాయల బడ్జెట్‌ను రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు కేటాయించామని, ఏరుపాలెం నంబూరు మధ్య , మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మించామన్నారు. ఐదు కొత్త వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇవ్వడంతోపాటు 40 రైల్వే స్టేషన్లు రీడెవలప్ చేశామని స్పష్టం చేశారు. పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, 31 లక్షల టాయిలెట్లను స్వచ్ఛ భారత్ మిషన్ కింద నిర్మించామన్నారు. జల్జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు ఇచ్చామని, 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను ఇవ్వడంతోపాటు 199 జనఔషధి కేంద్రాలను ఏర్పాటు చేశామని నిర్మాల సీతారామన్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సరైన ప్రాధాన్యత దక్కిందని ఆమె అన్నారు. బడ్జెట్‌లో బీహార్‌తో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారనడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణకు కూడా నిధులు ఇచ్చామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

'మణిపూర్ గవర్నర్ అందజేసిన నివేదికతోపాటు ఇతర నివేదికల సమాచారం పరిశీలించాక, అక్కడ రాజ్యాంగబద్ధ పాలన కొనసాగించే పరిస్థితి లేదనే నిర్ధారణకు వచ్చాం.

ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అధికారాలు ఉ పయోగించి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో మణిపూర్ శాసనసభ సుప్త చేతనావస్థలో వెళ్తున్నట్టు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై విపక్ష కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ స్పందిస్తూ, 'రాష్ట్రంలో సామాజిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిన తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయాక, 60వేల మంది నిరాశ్రయులయ్యాక రాష్ట్రపతి పాలన విధించారు' అని ఆయన విమర్శించారు. కాగా, రాష్ట్ర శాసనసభ రద్దు కాలేదని, పరిస్థితులు మెరుగుపడ్డాక రాష్ట్రపతి పాలన ఎత్తేస్తారని మణిపూర్ బీజేపీ చీఫ్ ఏ శారద అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత శాసనసభ కాలపరిమితి 2027తో ముగియనున్నది.

ఇక్కడ గత 21 నెలలుగా కొనసాగుతున్న అల్లర్లు, హింస కారణంగా దాదాపు 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సీఎం పదవికి బీరేన్‌సింగ్ రాజీనామా చేశాక, సీఎం అభ్యర్థిని ఎంపిక చేయటంలో అధికార బీజేపీ విఫలమైంది. పార్టీ ఎమ్మెల్యేలతో ఇంచార్జ్ సంబిత్ పాత్ర పలు దఫాలుగా చర్చలు జరిపినా.. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం రాలేదని తెలిసింది.

# హైదరాబాద్ ఇక ఏఐబాద్

ఈ రెండు సందర్భాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, టెక్నాలజీ రంగంలో భారీ ఉద్యోగ అవకాశాలకు కృత్రిమ మేధ అత్యంత కీలకం కాబోతుందని చెప్పారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రకటించారు. ఐటీరంగంలో ఇప్పటికే హైదరాబాద్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోందన్నారు.

ఏఐతో రాష్ట్రం మరింత ప్రత్యేకత సాధిస్తుందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ ప్రయాణంలో ఈ రోజు కీలక మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు. 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో 2,500 ఉద్యోగులకు సరిపడేలా మైక్రోసాఫ్ట్ కొత్త భవనం నిర్మించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. మైక్రోసాఫ్టకు, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని, మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ నగరం పేరు ప్రపంచ వ్యాప్తమైందని గుర్తు చేసుకున్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో ఇక్కడి యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. ఏఐ ఫౌండేషన్ అకాడమీలో ప్రభుత్వానికి మైక్రోసాఫ్ట్ భాగస్వామిగా ఉంటుందని ప్రకటించారు. ఈ భాగస్వామ్యంతో 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశ పెడతామని చెప్పారు. ప్రభుత్వ పాలన, ప్రజాసేవల్లోనూ ఏఐని ఉపయోగిస్తామని ప్రకటించారు. ఏఐ రంగంలో పెట్టుబడి హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తుందని, కొత్త కంపెనీలకు మార్గదర్శనం లభిస్తుందని, ఏఐ టూల్స్ అందుబాటులోకి వస్తాయని, అంతర్జాతీయ పరిచయాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నానన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని వ్యాఖ్యానించారు.

**మెరుగైన పాలనకు ఏఐతోడు**

టీ-హబ్‌లో గూగుల్ ఒప్పంద కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, ఏఐ వినియోగంలో తెలంగాణ దార్శనికతకు గూగుల్ సహకారం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఏఐ టెక్నాలజీతో కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తేవాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని, ఈ లక్ష్య సాధనలో గూగుల్ ఒప్పందం కీలకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ, ఏఐ ఆధారిత మానవ వనరులను పెంచడం, స్టార్ట్‌పలను ప్రోత్సహించడం, వ్యవసాయం, విద్య లాంటి కీలక రంగాల్లో పని చేయటం ఉత్సాహంగా ఉందని అన్నారు.

**500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన**

మైక్రోసాఫ్ట్ అడ్వాంటేజ్ తెలంగాణ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏఐని పరిచయం చేసేందుకు ప్రాథమిక కోర్సులు ప్రారంభించనుంది. దీనికోసం మైక్రోసాఫ్ట్ ప్రత్యేకంగా ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ఏర్పాటుచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రభుత్వ పాఠశాలల్లో 100 మంది చొప్పున మొత్తం 50 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో చిన్న, భారీ పరిశ్రమల్లోని 20 వేల మంది నిపుణులకు ఏఐ నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. ఏఐ గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తారు.

**రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు**

తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపిస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఏఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఏఐ అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేల మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో ఉంచుతుంది. ఏఐ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఇంతవరకు ప్రకటించిన పెట్టుబడులకు అదనంగా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.

**విద్య, వ్యవసాయంలో గూగుల్ సహకారం**

విద్య, వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలుచేస్తామని గూగుల్ తెలిపింది. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది. రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెసను అందిస్తుంది. రైతులకు అవసరమైన ఇన్‌పుట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ వ్యవసాయ నెటవర్క్‌ను ప్రారంభిస్తుంది.

# ఈ రోజు చాలా ముఖ్యమైనది!

మేక్ అమెరికా గ్రేట్ అగైన్” అంటూ ట్రంప్ గురువారం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. అంటే మోదీతో జరిగే సమావేశంలో సుంకాల విషయంపై తప్పనిసరిగా చర్చ జరుగుతుందని భావిస్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై వివిధ దేశాలు విధిస్తున్న దిగుమతి సుంకాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయని ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడమే కాదు.. వాటికి తాము కూడా అదే రీతిలో బదులిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచారు. మరోవైపు ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధించారు. ఈ చర్యతో అమెరికా కంపెనీలు తయారీ చేసే ఉత్పత్తుల వినియోగం పెరుగుతుందని భావించారు. ఈ సుంకం భారత్‌కు కూడా వర్తిస్తుంది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారత్ స్టాక్ మార్కెట్ 1000కి పైగా పాయింట్లు నష్టపోయింది కూడా. ఈ సుంకం పెంపు అంశాన్ని కూడా ట్రంప్‌తో భేటీలో మోదీ లేవనెత్తుతారని భావిస్తున్నారు.

భారత్ నుంచి అమెరికాకు పెద్దగా ఉక్కు ఎగుమతి కావడం లేదు. కానీ, ప్రపంచంలోనే అతిపెద్ద అల్యూమినియం ఉ త్పత్తిదారుల్లో భారత్ ఒకటి. అలాగే అల్యూమినియం ఎగుమతుల్లో భారత్‌కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. ట్రంప్ సుంకాలను పెంచిన నేపథ్యంలో భారత్‌కు చెందిన వేదాంత, హిందాల్కో వంటి అల్యూమినియం ఉత్పత్తి సంస్థలు క్రమంగా ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకోవాల్సి ఉంటుంది. అయితే మోదీ మాత్రం ట్రంప్‌తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని.. అవి టెక్నాలజీ, వాణిజ్యం, రక్షణ వంటి కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతం కావడానికి దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టకముందే భారత్ లక్ష్యంగా పలు వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఉత్పత్తులపె భారీ దిగుమతి సుంకాలను విధిస్తోందని ఆరోపించారు. గత నెలలో భారత్, బ్రెజిల్, చైనా దేశాలతో అమెరికాకు ముప్పు పొంచి ఉందని కూడా వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు భారత్ ఇటీవల ప్రకటించింది. విలాసవంతమైన మోటార్ సైకిళ్లు, కార్లు, స్మార్ట్‌ఫోన్ కాంపొనెంట్లపై దిగుమతి సుంకం తగ్గించింది. ఈ నిర్ణయంతో హార్లే డేవిడ్‌సన్, టెస్లా, యాపిల్ వంటి అమెరికా దిగ్గజ కంపెనీలకు లబ్ధి చేకూరనుంది. అయితే ట్రంప్ సుంకాలను పెంచడం వల్లే భారత్ కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరించలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**తులసీ గబార్డ్, మస్క్‌తో మోదీ భేటీ**

అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబార్డ్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఇంటెలిజెన్స్, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం, పెరుగుతున్న ముప్పుల విషయంలో ఇరుదేశాలు మరింతగా సహకరించుకోవడంతో పాటు పలు అంశాలపై చర్చించారు. అమెరికా అత్యున్నత ఇంటెలిజెన్స్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన హిందూ అమెరికన్ తులసిని మోదీ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైకేల్ వాల్జ్‌తో మోదీ సమావేశమయ్యారు. స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్‌తోనూ భేటీ అయ్యారు. మస్క్ తన ముగ్గురు పిల్లలతో వచ్చి బ్లెయిర్ హౌస్‌లో ఉన్న మోదీని కలిశారు.

**అమెరికాలో రేషన్ పద్ధతిలో కోడిగుడ్లు!**

అమెరికాలో ఇప్పుడు కోడిగుడ్లకు కొరత ఏర్పడింది. డజన్ గుడ్ల ధర ఏకంగా ఆల్‌టైమ్ రికార్డు గరిష్ఠం 4.95 డాలర్లకు చేరుకుంది. అయినా.. డిమాండ్‌కు తగ్గ సరఫరా మార్కెట్లో లేదు. దీంతో.. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్'.. 'నో ఎగ్స్'.. బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని స్టోర్లలో ఒక్కొక్కరికి రెండు ట్రేలు(డజన్ గుడ్లు), మరికొన్నింటిలో మూడు ట్రేలు విక్రయిస్తున్నారు. ఈ కొరతకు బర్డ్‌ఫ్లూ వ్యాప్తి ప్రధాన కారణం. జనవరిలో డజను గుడ్ల ధర 2.52 డాలర్లు ఉండగా.. డిసెంబరుకు 4.15 డాలర్లకు చేరుకుంది. ఇప్పుడు 4.95 డాలర్లకు పెరిగింది.

**-ట్రంప్ మంత్రి వర్గంలో మరో భారత సంతతి వ్యక్తి**
**-దక్షిణాసియా వ్యవహారాల సహాయ మంత్రిగా పాల్ కపూర్**

ట్రంప్ మంత్రివర్గంలో మరో భారతీయ సంతతి వ్యక్తికి చోటు లభించనుంది. దక్షిణాసియా భద్రతపై నిపుణుడైన పాల్‌కపూర్‌ను దక్షిణాసియా వ్యవహారాల అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా ట్రంప్ నియమించారు. ఈ నియామకానికి సెనెట్ ఆమోదం లభిస్తే డొనాల్డ్ లూ స్థానంలో కపూర్ పదవీ బాధ్యతలు చేపడతారు. కపూర్ నియామకం దక్షిణాసియా ముఖ్యంగా భారత్, పాకిస్థాన్‌పై అమెరికా విధానంలో మార్పును సూచిస్తోందన్న వాదన వినిపిస్తోంది.

# వక్ఫ్ బిల్లుపై రభస

**నివేదిక మెజార్టీ సభ్యుల బుల్‌డోజింగ్ : ఖర్గే ధ్వజం**

విపక్షాల నాయకుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ఈ నివేదిక లోంచి అసమ్మతి నోట్‌లను తొలగించారని ఆరోపించగా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దానిని ఖండించారు. జేపీసీ ప్యానెల్ సభ్యుడు,బీజేపీ నేత మేధా విశ్రామ్‌కులకర్ణి ఈ నివేదికను రాజ్యసభ ముందుకు తీసుకు వచ్చారు. దీనిపై విపక్షసభ్యులు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశాన్ని చదివి వినిపించడానికి ప్రయత్నించినను విపక్షాల ఆందోళన ఆగలేదు. రాష్ట్రపతి పట్ల అగౌరవం ప్రదర్శించరాదని ధన్‌ఖడ్ హితవుపలికారు. సభ్యులు తమ స్థానాల్లో కూర్చునేలా శాంతింప చేయాలని ఖర్గేను కోరారు. అయినా సరే ఆందోళనలు ఆగకపోవడంతో ఉ దయం 11.20 గంటల వరకు సభను వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభం కాగానే ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్

రాష్ట్రపతి సందేశాన్ని చదివి వినిపించారు. జనవరి 31న ఉభయ సభల నుద్దేశించి తాను ప్రసంగించిన సందర్భంలో రాజ్యసభ సభ్యుల నుంచి తనకు కృతజ్ఞతలు లభించాయని రాష్ట్రపతి తన సందేశంలో తెలియజేశారని ఛైర్మన్ వివరించారు. ఈలోగా విపక్షసభ్యులు చాలా మంది తమ సీట్ల లోంచి నిలబడి ఛైర్మన్‌కు చేరువగా గుమికూడారు. వక్ఫ్‌సవరణ బిల్లు నివేదికను ఉపసంహరించుకోవాలని పదేపదే డిమాండ్ చేశారు. దీనిపై రాజ్యసభ ఛైర్మన్ తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజ్యసభ అధికార పక్ష నాయకుడు జెపి నడ్డా రాష్ట్రపతి సందేశం చదివి వినిపిస్తున్నా రాజ్యసభ ఆర్డరులో లేదని ఆక్షేపించారు.సభ్యులు సమీరుల్ ఇస్లాం, నదీముల్ హక్, మొహమ్మద్ అబ్దులా గందరగోళం సృష్టిస్తున్నారని ఛైర్మన్ ధన్‌ఖడ్ అభ్యంతరం లేవనెత్తారు. ఖర్గేను మాట్లాడాలని అవకాశం ఇచ్చారు. దీనిపై ఖర్గే మాట్లాడుతూ విపక్ష ఎంపీల అసమ్మతి నోట్‌లు నివేదిక నుంచి తొలగించివేశారని,మెజార్టీ సభ్యుల నోట్‌లే పొందుపర్చి రిపోర్టును బుల్‌డోజింగ్ చేశారని విమర్శించారు. ఇది ఖండించదగినది, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన చర్యగా ధ్వజమెత్తారు. ఇది బూటకపు నివేదిక అని , దీన్ని ఉ పసంహరించుకుని తిరిగి కమిటీ పరిశీలనకు పంపాలని డిమాండ్ చేశారు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాల వల్ల విపక్ష ఎంపీలు ఈ బిల్లు నివేదికను వ్యతిరేకించడం లేదని, ముస్లిం సమాజానికి అన్యాయం జరుగుతోందనే నిరసన తెలుపుతున్నారని ఖర్గే వివరించారు. డిఎంకె సభ్యుడు తిరుచ్చి శివ, ఆప్ సభ్యుడు సంజయ్ సింగ్ కూడా నివేదిక నుంచి అసమ్మతి నోట్‌లను తొలగించడంపై అభ్యంతరం తెలిపారు.

**అసమ్మతి నోట్‌లు సరిగ్గా లేకుంటే తొలగిస్తారు : కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్**

దీనిపై కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ అసమ్మతినోట్‌లలో అభిప్రాయాలు కానీ, పదాలు కానీ అసభ్యంగా ఉన్నా తగినట్టు లేకుంటే తొలగించే అధికారం జేపీసీ ఛైర్మన్‌కు ఉంటుందని వివరించారు. కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, నిర్మలా సీతారామన్, కూడా విపక్షాలు రాజ్యసభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కిరణ్ రిజిజు కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కూడా అయినప్పటికీ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ ధ్వజమెత్తారు. తన అసమ్మతి నోట్ కూడా నివేదిక నుంచి తొలగించారని ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఇది మతపరమైన వ్యవహారం కాదని, రాజ్యాంగపరమైన అంశమని, నివేదిక నుంచి ఏవైనా అసమ్మతి నోట్‌లు తొలగిస్తే దానికి కేంద్ర మంత్రి రిజిజు స్పందించడం అవసరమని వ్యాఖ్యానించారు. దీనికి రిజిజు సమాధానమిస్తూ నివేదిక నుంచి ఏదీ తొలగించలేదని, అన్ని అనుబంధాలు నివేదికలో ఇమిడి ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై విపక్ష సభ్యులు వాకౌట్ చేయగానే సభ ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టింది.

# వెంకటేశ్వర గుట్ట పక్కన ఉన్న కుంటలో పడి వ్యక్తి మృతి



**నిజామాబాద్ ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
ఆలూర్ మండల కేంద్రంలో వెంకటేశ్వర గుట్ట ప్రక్కన ఉన్న నీటి కుంటలో మృతిదేహం గురువారం లభ్యమైంది. ఆర్మూర్ యస్,ఐ తిరునగరి గోవింద్ వివరాల ప్రకారం తీర్మాన్ పల్లి ముత్తెన్న వయస్సు (55)అని గుర్తించారు. మృతి దేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉంది కావున పోస్టుమార్టం నిమిత్తం మృతిదేహం వద్దనే నిర్వహించారు. కుటుంబీకుల వివరాల ప్రకారం కొన్ని సంవత్సరాల నుండి మతిస్థిమితం లేదు గత నాలుగు రోజుల నుండి కనబడుటలేదని తీర చూస్తే కుంటలో పడే చనిపోయాడని కుటుంబీకులు రోదిస్తున్నారు.

# వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు



**మునుగోడు,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో కురుమర్తి ముత్తయ్య కుమార్తె వివాహ వేడుకకు ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య,డాక్టర్ అంజయ్య ఎస్సీ ఎస్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్, సులేమాన్,రేవెల్లి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కానాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం: మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):**
నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కానాలకు సంబంధించిన ప్రజలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలవడానికి వచ్చిన వెంటనే వారి విషయం తెలుసుకున్న మంత్రి ఫరూక్ వెంటనే వారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని,వారి ఇళ్ల స్థలాలు సమస్య చెప్పగా విని ఎవరైతే నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారో వారికి తప్పకుండా స్థలాన్ని కేటాయించి ఇల్లు కూడా నిర్మిస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు.సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు.కానాల ప్రజలకు హామీ ఇవ్వడంతో హర్షద్వానాలతో మంత్రి ఫరూక్ కి కానాల ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# మొయినాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దరెడ్డి వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన యేన్కేపల్లి బిఆర్ఎస్ నాయకులు




**మొయినాబాద్,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):**
మండల పరిధిలోని నాక్కలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపిటిసి దారెడ్డి వెంకట్ రేడ్డి నివాసంలోహాయేన్కేపల్లిహాగ్రామ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం దారెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి నా వంతు కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.పార్టీ బలోపేతానికి మరియు పార్టీ నియమనిబంధనలను అనుసరించి ప్రజల కోసం పార్టీ కోసం ఎల్లవేళలా నా వంతు కృషి ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి రాము,మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, పెండ్యాల శ్రీనివాస్,యేన్కేపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఈదులకంటి రవి, ఉద్యమకారుడు కుమ్మరి శ్రీనివాస్ మాజి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు, మహమ్మద్ యూసఫ్ యేన్కేపల్లి గ్రామ మైనార్టీ ప్రెసిడెంట్ చిట్టి మిల్ల ప్రవీణ్ రెడ్డి,బత్తుల రాజేష్ గౌడ్, కావలి సుభాష్,ముదిగొండ సురేష్ యాదవ్,ఎలాగని నరసింహ రాజు గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు పూర్వ విద్యార్థుల ఆశీర్వాదం



**వనపర్తి,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):**
పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన చాపల లక్ష్మీ నాగిరెడ్డి దంపతుల కూతురు పర్ణిక కిషోర్ రెడ్డి వివాహ వేడుక గురువారం కొత్తకోటలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిపారు. 1989- 90 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన నాగిరెడ్డి కూతురి వివాహ వేడుకకు పూర్వ విద్యార్థులను ఆహ్వానించారు. కాగా 35 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రులు ఉద్యోగ,ఉపాధి నిమిత్తం దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. అయినప్పటికీ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని శుభ,అశుభ కార్యాలతో పాటు ప్రతినిత్యం సమాచారాన్ని గ్రూపులో పెట్టడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు.నాగిరెడ్డి కూతురు వివాహ వేడుకకు గ్రూపులో వెడ్డింగ్ కార్డ్ పెట్టడంతో పాటు ప్రత్యేకంగా ఫోన్ చేసి ఆహ్వానించడంతో అందుబాటులో ఉన్న వారంతా పెళ్లికి హాజరయ్యారు.35 ఏళ్ల నాటి మిత్రులు వివాహ వేడుకలో కలుసుకొని నూతన వధూవరులను ఆశీర్వదించడంతో నాగిరెడ్డి దంపతులతో పాటు నూతన దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శారదా చారి,నాగరాణి, శోభారాణి,జహెదా బేగం, రామచంద్రారెడ్డి, రామచంద్రయ్య గౌడ్,శ్రీనివాస యాదవ్,కొండన్న సాగర్,రాజ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజం మార్పునకు యువత నడుం బిగించాలి,డ్రగ్స్ అనే మహమ్మారిని తరిమికొట్టాలి:డివైఎఫ్ఐ




**మునుగోడు,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
డ్రగ్స్,గంజాయి, మారకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని,సమాజం మార్పునకు యువత నడుం బిగించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి,మిర్యాల భరత్ లు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన సే నో టు డ్రగ్స్-2025 నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలలో ధనవంతుల వద్ద ఉండేటటువంటి గంజాయి, డ్రగ్స్ ఇప్పుడు పల్లెలను సైతం చుట్టుముట్టి పేద,మధ్యతరగతి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో విద్యార్థులలో,యువతలో మార్పు తీసుకురావాలని గంజాయి,డ్రగ్స్ మీద అవగాహన కార్యక్రమాలు పోలీసు శాఖ వారితో కలిసి సంయుక్తంగా నిర్వహించామని గుర్తు చేశారు.ప్రస్తుత సమాజంలో చెడు అలవాట్లకు, డ్రగ్స్ మహమ్మారికి యువత, విద్యార్థులు దూరంగా ఉండి సమాజంలో మార్పుకు తమ వంతు కృషి చేయాలని కోరారు.భవిష్యత్తులో గంజాయి,డ్రగ్స్ కు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపడతామని, యువత కూడా తమ బాధ్యతగా సమాజం మార్పునకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, గణేష్,ఎండి సిద్ధిక్, నరబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూరులో తరచుగా దొంగతనాలు



**వనపర్తి,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూరు గ్రామం నిఘా నీడలోకి వెళ్ళింది.మండలంలోని మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న వెల్టూరులో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయి.గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో 44వ జాతీయ రహదారి ఉండడం వల్ల దొంగతనానికి పాల్పడిన దొంగలు యదేచ్చగా జాతీయ రహదారి పైకి వచ్చి ఫలాయనం చిత్తగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దొంగతనాలకు పాల్పడే వారిని పట్టుకునేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. వనపర్తి జిల్లాకు ఎస్పీగా వచ్చిన రావుల గిరిధర్ సైబర్ నేరగాళ్ళు,దొంగలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.ప్రతి గ్రామంలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి ఇండ్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టారు.ఇందులో భాగంగానే ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో దొంగల బెడద ఉండే గ్రామాలను ప్రత్యేకంగా ఎంపిక చేసుకుని దాతల సాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ఆయన సూచనలు చేశారు.ఈ నేపథ్యంలో పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి దాతల సాయంతో 44వ జాతీయ రహదారి వెల్టూరు గ్రామానికి వెళ్లే స్టేజి దగ్గర ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో జాతీయ రహదారి పైనే కాకుండా గ్రామంలో దొంగతనాలు జరిగిన ఈజీగా చేదించే అవకాశం ఉంటుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎస్సై యుగంధర్ రెడ్డి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఆయనను గ్రామస్తులు అభినందించారు.

# మంతట్టిలో సిసి కెమెరాల పై అవగాహన సదస్సు

**-ఒక్క సీసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానం.**
**-సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి.. ఎస్సై శంకర్ వెల్లడి.**



**బషీరాబాద్ ఫిబ్రవరి 14(ప్రజాక్షేత్రం):**
మండల పరిధి మంతటి గ్రామంలో సిసి కెమెరాల ఆవశ్యకత పైన ఎస్సై శంకర్ గ్రామ ప్రజల సమక్షంలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు అరికట్టవచ్చని అన్నారు. అనుమానస్పద వ్యక్తుల కదలికలను గమనించవచ్చని భద్రతా పర్యవేక్షణలో సీసీ కెమెరాలు పాత్ర ప్రధానమైనదని సూచించారు. గ్రామంలో ప్రధాన కూడలిల దగ్గర, కాలనీలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వీలైతే సొంతంగా ఇంటిలో కూడా సీసీ కెమెరాలు అమర్చుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పక్కింటి వారికి సమాచారం అందించాలని.. రాత్రి సమయాలలో వీధిలైట్లు ఆఫ్ చేయొద్దని, కొత్తగా గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామంలో అనుమానస్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆంగ్ల భాష దినోత్సవం.

**-విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఆంగ్లంపై పట్టు సాధించాలి.**
**-ఆంగ్లంలో ప్రావీణ్యం గలవారు ప్రపంచంలో ఎక్కడైనా రాణించగలరు.**
**-ప్రధానోపాధ్యాయురాలు సునీత వెల్లడి.**

**పెద్దేముల్ ఫిబ్రవరి 14(ప్రజాక్షేత్రం):**
పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భారత గాన కోకిల సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని, తెలంగాణ ఆంగ్ల భాష దినోత్సవాన్ని విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ప్రముఖ కవి నరేందర్ రెడ్డి ని పూలదండలు శాలువలతో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల జిహెచ్ఎం సునీత, ఆంగ్ల ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సరోజినీ నాయుడు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. కవయిత్రిగా, స్వాతంత్ర సమర యోధురాలిగా, ఒక రాజకీయవేత్తగా ఎన్నో సేవలు ఈ భారతదేశానికి అందించారని కొనియాడారు. ప్రతి విద్యార్థి ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఆంగ్ల భాష పైన ఆసక్తిని చూపిస్తూ.. పుస్తక పఠనం చేయాలని వెల్లడించారు. విద్యార్థులు



ప్రైమరీ దశలోనే ఆంగ్లంపై పట్టు సాధిస్తే, భవిష్యత్తులో అనేక రంగాలలో రాణించగలరు అని అన్నారు. కాగా ప్రతి ఒక్కరు ఆంగ్లం పైన ఆసక్తిని పెంచుకోవాలని స్పష్టం చేశారు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యం కలవారు ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం భారీగా విరాళం.




**- రూ.50 వేల నగదు సహాయం అందించిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్.**
**- ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు బషీరాబాద్ మండల ఎస్సై పి శంకర్ వెల్లడి.**

**బషీరాబాద్ ఫిబ్రవరి 14 (ప్రజాక్షేత్రం)**
బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం సీసీ కెమెరాలు ఏర్పాటుకు స్థానిక ఎస్సై పి శంకర్ ఆధ్వర్యంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ .50 వేల నగదు అందజేశారు. గ్రామంలో నేరాల నియంత్రణ కోసం మొత్తం 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై శంకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర అమోఘం అని ఆయన అన్నారు. ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం, ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు రావాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో.. గ్రామాలలో నేరాలను, దొంగతనాలను అరికట్టవచ్చునని స్పష్టం చేశారు. ఈ సీసీ కెమెరాలను శుక్రవారం నాడు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# వాలెంటెన్స్ డే ను బహిష్కరిద్దాం



**-చేవెళ్ళ బజరంగ్ దళ్ మండల సంయోజక్ డాగా అనీల్ కుమార్ ముదిరాజ్**

**చేవెళ్ల,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
వాలెంటెన్స్ డే బహిరంగంగా బహిష్కరిద్దాం ఇటువంటి రోజు ఎందుకు అసలు? ఇటువంటి రోజు వస్తే తల్లిదండ్రులు ఆవేదన ఎవరికి చెప్పుకోవాలి.విదేశీ సంస్కృతిని విడనాడాలి హిందూ సంస్కృతిని కాపాడాలి నిజమైన ప్రేమికులకు ప్రత్యేకంగా ఒక రోజు అంటూ ఏమీ ఉండదు. కావున ఇలాంటి రోజును భారతీయ యువత బహిష్కరించాలని అన్నారు. సహ స%శీ%యోజక్. కె గణేష్ యాదవ్ నకిలీ ప్రేమను ప్రోత్సహించే వాలెంటెన్స్ డే ను అడ్డుకొని తీరుతామని బజరంగ్ దళ్ చేవెళ్ల మండల సంయోజక్ డాగా అనీల్ కుమార్ ముదిరాజ్ :సహ స%శీ%యోజక్ :కె గణేష్ యాదవ్ పేర్కొన్నారు... గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ విదేశీ విష సంస్కృతిని వీడనాడి భారతీయ విలువలో సంస్కృతిని సంప్రదాయాలను పరిరక్షిస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు ...ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించి విదేశీ సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలి కావద్దని యువతకు సూచించారు... ఫిబ్రవరి 14 అనేది ప్రేమికుల రోజు కాదని అమరవీరుల సంస్కరణ దినం అని వారు అభివర్ణించారు.

# బదిలీపై వెళ్తున్న కార్యదర్శి సౌమ్యను ఘనంగా సన్మానించిన మాజీ ఉప సర్పంచ్ మల్లెల లావణ్య కృష్ణ

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):**
ఉద్యోగమే పరమవదిగా ప్రజలే దేవుళ్ళుగా గ్రామపంచాయతీ ఏర్పాటు నుంచి నేటి వరకు ఎలాంటి కష్టనష్టాలు వచ్చిన గ్రామాన్ని సుందరీకరించడమే ప్రథమ కర్తవ్యంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం జరిగిందని పుటవాని గూడ గ్రామ కార్యదర్శి సౌమ్య సూచించారు.గురువారం కేశంపేట మండలం పుట్టవాని గూడ గ్రామ కార్యదర్శి సౌమ్య ఫారుక్ నగర్ మండలం కిషన్ నగర్ కు ఉద్యోగరీత్యా బదిలీ కావడంతో పుటవాని గూడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మల్లెల లావణ్య కృష్ణ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని పుటవాని గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ హౌస్ సొసైటీ చైర్మన్ కాట్రావత్ భాస్కర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సువర్ణ,కేశంపేట్ నరసింహ మాదిగ,పెద్దిని కృష్ణ,జంగా ప్రవీణ్ కుమార్,కేశంపేట్ వెంకటయ్య,గోవు రాజు,పెద్దిని శారదమ్మ,తోకల బాలయ్య,సత్యమ్మ,పాపిరెడ్డిగూడెం జ్యోతి,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. కీలక నేతకు నోటీసులు

**సైబరాబాద్ ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు గురువారంనోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/%ఖు%లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి.

**బెట్టింగ్ కాయిన్స్ సీజ్..**

కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ క్యాసినోను




పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫార్మర్ కాలుతున్న దృశ్యం.

**-గ్రామం వైపు కన్నెత్తి చూడని విద్యుత్ అధికారులు**

**సూర్యాపేట,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**



చివ్వెంల మండల పరిధిలోని భధ్యతండ గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ పై షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వస్తుండగా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల వివరణ ప్రకారం గత నెల రోజుల నుంచి ఇలాగే కొద్ది రోజులుగా విద్యుత్ ట్రాన్స్ఫారంలో షార్ట్ సర్క్యూట్ మంటలు రావడంతో గ్రామస్తులు భయంతో గురివుతున్నామన్నారు. గుడికి వెళ్లేటోళ్లు గుడికి పొలాలకు వెళ్లే భయంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని అన్నారు.విద్యుత్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బాధ్యతండ గ్రామస్తులు కోరారు.

## తాళ్లపల్లి కి వెళ్లే రోడ్డు గుంతల మయం

**ప్రజాక్షేత్రం,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**



రంగారెడ్డి జిల్లా పరిధిలోని నాగరగూడ నుండి తాళ్లపల్లి కి ప్రతిరోజు వారి వారి అవసరాల నిమిత్తం నాగర్ గూడ బస్టాండుకు వస్తుంటారు .కానీ తాళ్లపల్లి కి వెళ్లే రోడ్డు మాత్రం పూర్తిగా గుంతల మయంగా మారింది. రోడ్డుపై ప్రతిరోజూ రాజకీయ నాయకులు, పజా ప్రతినిధులు వారి వారి అవసరాల నిమిత్తం వెళ్తుంటారు.కానీ ఈ తాళ్లపల్లి రోడ్డును పట్టించుకునే నాధుడే లేదు. అదేవిధంగా తాళ్లపల్లి నుండి నాగర్ గూడా వెళ్లే ద్విచక్ర వాహనదారులు,రోడ్డు బాగాలేక కిందపడి చేతులు, కాలు విరిగిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అదేవిధంగా ఈ రోడ్డుపై కడుమూర్,ఎట్ల ఎర్రవల్లి గ్రామాలకు బస్సులు వెళుతుంటాయి రోడ్డు బాగోలేక డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్టీసీ అధికారులకు రాజకీయ నాయకులకు, విన్నవించినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో రోడ్డుపై ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయంతో వెళ్లవలసి వస్తుందని డ్రైవర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.





**విశాఖపట్నం,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
విశాఖలోని 34వ వార్డు అంబేద్కర్ కాలనీకి చెంది జి.నూకరాజు కిడ్నీ,లీవర్ సమస్యలతో భాధపడుతున్నాడు. ఈ విషయాన్ని ప్రముఖ సంఘ సేవకులు, ఉపకార్ ట్రస్టు చైర్మన్,ఏపీజేయూ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత డా.కంచర్ల అచ్యుతరావు దృష్టికి జర్నలిస్టులు తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తక్షణ సహాయం క్రిందర రూ. 5వేలు బాధితుడికి అందజేశారు.తీవ్ర అనారోగ్యంతో కెజిహెచ్ లో చికిత్స పొందుతున్నాడు. డాక్టర్లు కూడా చెప్పలేమని చేతులెత్తేశారు.అతనికి తల్లిదండ్రులు కూడా లేరు. కెజిహెచ్ లో కాకుండా మరికొన్ని టెస్ట్ లకు , మందులకు ఇబ్బందులు పడుతుంటంతో విశాఖలో నిరుపేదలకు నిశ్వార్ధంగా సేవలందించే డా.కంచర్ల అచ్యుతరావు నేనున్నాననే అభయం ఇచ్చారు.రానున్న రోజుల్లో కూడా తనవంతు సహాయం అందిస్తానని చెప్పారు.ఈ సందర్భంగా డా.కంచర్ల మాట్లాడుతూ, జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులు వారికి తెలిసిన నిరుపేదలకు సహాయం చేయడానికి తాను ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. మీడియా అనేది సమాజంలో నాల్గవ మూల స్థంబమని.. వారికి సహాయం చేస్తే సమాజానికి సహాయం చేసినట్టుగానే తాను భావిస్తానని చెప్పారు.డా. కంచర్ల అందించిన సహాయంతో ప్రస్తుతం రోగికి మందులు తీసుకున్నా కేర్ టేకర్లు.అంతేకాకుండా అడిగిన వెంటనే సహాయం చేసిన డా.కంచర్లకు ధన్యవాదములు తెలియజేశారు.

## కె ఎల్ ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య



**మహేశ్వరం,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని వారి గృహంలో సీనియర్ నాయకులు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోవిస్తృత ప్రచారం చేసి రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సూచించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య,శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన రీజనల్ కో - ఆర్డినేటర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి



**ప్రతిపాడు,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
కాకినాడ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన కురసాల కన్నబాబును ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి దాడుల గురించి మాట్లాడి నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి కుటుంబానికి వై ఎస్ ఆర్ సి పి పార్టీ అండగా ఉంటుందని పార్టీ శ్రేణులను కూటమి ప్రభుత్వం ఎన్ని రకాలుగా దాడులు జరిపి భయభ్రాంతులకు గురిచేసిన నియోజకవర్గంలో ఉన్నటువంటి నాయకులు చూస్తూ ఊరుకోరని,రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ ని బలోపేతం చేయడం మే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 14 వ తేది నుండి 21 వ తేది వరకు అమరజీవి తాండ్ర కుమార్ మూడో వర్ధంతి వారోత్సవాలు

**-ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టించి స్వార్థపూరిత విధానాలతో అధికారమే పరమావధిగా రాజకీయ విలువలను కోల్పోయి పాలక పార్టీలు ప్రజలను కష్టాలపాలు చేస్తున్నాయని ఈ క్రమంలో త్యాగాల పునాదులపై కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించేందుకు ఎర్రజెండా కార్యకర్తలు కృషి చేయాలని ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ఎం సి పి ఐ యు.ఎస్ఆర్ఆర్ తోట ఏరియా ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక పరపతి సంఘం లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశంలో కార్పోరేట్ శక్తుల ఆస్తులు లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుండగా శ్రమజీవుల నిత్యవసరాలు మాత్రం తీరటం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల బడ్జెట్ లు ప్రవేశపెట్టిన సగటు మనిషికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని బడ బాబులకు మాత్రం సబ్సిడీలు రాయితీలు మాఫీలు చేస్తున్నారని కష్టానికి తగిన ప్రతిఫలం కనీస అవసరాల ఏర్పాటు అందరి ద్రాక్ష గానే మిగిలిందని ఈ క్రమంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ప్రజలకు అండగా పోరాటాలు చేసినప్పటికీ పార్లమెంటరీ రంగంలో ఓట్లు సీట్లు రాకపోవడంతో బలహీన పడ్డట్లు దోపిడి పాలకవర్గాలు తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయని కానీ కమ్యూనిస్టులు ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాయని ఆ దిశలో ఎంసీపీఐ యు త్యాగాల



పునాదులపై అమరుల ఆశయాలను పునికి పుచ్చుకొని విలువలతో కూడిన రాజకీయాలను ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు.వరంగల్ నగర సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి ఎక్కడికి అక్కడ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ అమరుడైన కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 14 నుంచి 21 వరకు భూమి-ఇండ్లు-ఇళ్ల స్థలాలు-ప్రభుత్వ విధానాలు-మన కర్తవ్యం అనే అంశంపై సదస్సులు సెమినార్లు రౌండ్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. అనంతరం కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడో వర్ధంతి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్,ఎస్ ఆర్ ఆర్ తోట ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్,నాయకులు కొమ్ముని రాజేందర్,శీను, దొంత మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.


## నారాయణ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య

**విశాఖపట్నం,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**



విశాఖ నగర పరిది పరదేశిపాలెంలోని నారాయణ కళాశాలలో ఓ విద్యార్ధి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు చంద్ర వంశీ (17) ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.గత 3 నెలలుగా ఆరోగ్యం బాగోలేక సెలవు తీసుకొని ఇంటికి వెళ్లి వచ్చిన చంద్ర వంశీపై అధ్యాపకులు ఒత్తిడి పెంచినట్లు తెలుస్తోంది.అధిక ఒత్తిడి తట్టుకోలేని విద్యార్థి గత రాత్రి 11 గంటల సమయంలో కళశాల మేడపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు.మృతదేహం పడిన ప్రాంతాన్ని కుటుంబ సభ్యులు చూడకుండానే కళాశాల యాజమాన్యం కడిగేయడం పట్ల సీఐటీయూ మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సరిగా చదవటం లేదని లెక్చరర్ మందలించడంతో మనస్థాపానికి గురై విద్యార్థి మృతికి కారణమైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ స్పష్టం చేసింది.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి:కె కె రాజు



**విశాఖపట్నం,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బాణాల శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా అల్లు శంకర రావు,ట్రెజరర్ గా కె.అనిల్ కుమార్ రు నూతనంగా నియమితులైన శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు..

## సైబర్ నేరాలపై స్వర్ణకారులు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**
సైబర్ నేరాలపై స్వర్ణకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గురువారం 14వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడిలో ఏర్పాటుచేసిన సైబర్ క్రైమ్ అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వర్ణకారులు ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా,ఫేస్బుక్, ఫోన్ కాల్స్,వాట్సాప్ లింకులు వంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత సమాచారంతో సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి రూ.25 వేలు విరాళం అందజేసిన ఉడతా వీరభద్రరావు

**ప్రత్తిపాడు,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని వివేకానంద కొండపై దాతల సహకారంతో నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర తూలగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన నిర్మాణానికి ప్రముఖ వ్యాపార వేత్త పచ్చారి సూర్య ప్రసాద్ ప్రోత్సాహంతో పిఠాపురం మండలం ఉప్పాడ కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ బట్టల వ్యాపారి ఉడతా వీరభద్రరావు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు రూ. 25 వేలు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గోగుల వెంకటేశ్వరరావు,పత్రి రమణ తదితరులు ఆయనని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణానికి తన వంతు సహాయం అందించిన దాత ఉడతా వీరభద్రరావు,వారి కుటుంబ సభ్యులకు శ్రీరాముని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవక్ సభ్యులు నేతి శ్రీనివాసరావు,నాగ ఆంజనేయులు,కీర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నా రెడ్డితో పుదుచ్చేరి మాజీ హెూం మంత్రి భేటీ

**వనపర్తి,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):**



పుదుచ్చేరి రాష్ట్రానికి చెందిన మాజీ హెూంమంత్రి కంద స్వామి గురువారం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డితో భేటీ అయ్యారు.గతంలో పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా చిన్నారెడ్డి బాధ్యతలు చేపట్టి పార్టీని అధికారంలోకి తెచ్చారు.ఈ నేపథ్యంతోనే కంద స్వామి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు చిన్నారెడ్డితో కలిసి పార్టీ పరిస్థితిపై చర్చించుకున్నట్లు వారు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలకు తప్పకుండా తమ రాష్ట్రంలో పర్యటించాలని ఆయన చిన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం చిన్నారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబీసీ సెల్ సమన్వయకర్త విక్రమ్ యాదవ్ పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలకు ప్రాజెక్టు త్రిప్తిలో వాటర్ ప్లాంట్ అందజేత




**కొండాపూర్,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):** కెజిబివిల విద్యార్థుల ఆరోగ్యంగా ఉండేందుకు తమ వంతుగా అండగా నిలుస్తామని బిపిసిఎల్ టెర్రరీ మేనేజర్ శ్రావణ్ అన్నారు.గురువారం కొండాపూర్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు ప్రాజెక్టు త్రిప్తి నేర్చుకునే వక్రత,బిపిసిఎల్ సంస్థలు వాటర్ ప్లాంట్ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ అందించాలనే ఉద్దేశంతో వాటర్ ఫిల్టర్లను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, బిపిసిఎల్ సెల్స్ ఆఫీసర్ హరీష్ నేర్చుకునే వక్రత సిఓఓ స్వప్న, సీనియర్ ఈసోసియేట్స్ తులసి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## అదనంగా ఓటర్లకు మూడు పోలింగ్ బూత్లను అందుబాటులోకి తేవాలని అధికారులను కోరిన పార్టీల ప్రతినిధులు



**కొండాపూర్,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):** స్థానిక సంస్థల ఎన్నికలో అదనంగా మూడు బూత్లను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై. ప్రభు కోరారు.గురువారం కొండాపూర్ లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపిడిఓ శ్రీనివాస్,డిప్యూటీ తహశీల్దార్ ప్రదీప్ సమావేశం నిర్వహించారు.గడీ మల్కాపూర్ పోలింగ్ బూత్, సైదాపూర్ తాండాలో పోలింగ్ బూత్,మాచెపల్లి తాండాలో ఓటర్లు ఓటు వేయడానికి ఇబ్బందులు పడుతున్నారని, పోలింగ్ బూత్లను తాండాల్లోనే ఏర్పాటు చేయాలని పలు పార్టీల నేతలు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి,నర్సింలు, బిఎస్పి నాయకుడు దావీద్, సిపిఐ నేత విష్ణువర్ధన్రెడ్డి, సిపిఎం నేత రాజయ్యలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల నుండి తప్పుకున్న గంగాధర్ మధనం




**నిజామాబాద్, ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):** పట్టభద్రుల ఎన్నికలు నిజామాబాద్ ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాలలో జోరుగా జరుగుతున్నాయని విషయం తెలిసిందే ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ బరిలో గంగాధర్ మధనం (డీఎస్పీ) పట్టభద్రుల ఎన్నికలలో నుండి తప్పుకుంటున్నానని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం,రాజకీయ వ్యవస్థలో మార్పు కోసం,పట్టభద్రుల సంక్షేమం కోసం12 సంవత్సరాల ఉద్యోగా జీవితాన్ని పణంగా పెట్టి, ఐపీఎస్ అయే అవకాశం ఉన్నప్పటికీ నేను పదవి విరమణ (విఆర్ఎస్) పొంది రాజకీయాల్లోకి వచ్చాను.నేను వచ్చిన మొదటి రోజు నుండి మీరు నన్ను మనస్ఫూర్తిగా స్వీకరించి,ఒక సైన్యం లాగా ఏర్పడి,నా కోసం పని చేయడం మొదలు పెట్టారు,మాన శక్తిని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం నాకు కాంగ్రెస్ పార్టీ నుండి బీఫార్మ్ ఇవ్వలేదని బాధపడి,నిన్న స్వయంగా రాష్ట్ర సచివాలయానికి పిలుచుకొని,నన్ను ఎన్నికల భారిలో నుండి వైదొలుగుమని,మాన అవసరం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉందని చెప్పి,స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మన సేవలు కావాలని కోరారు,అనేక మంది నిపుణులతో, ఆత్మీయులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ రోజు నేను ఎమ్మెల్సీ బరిలోనుండి తప్పుకున్నాను.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు నేను కాంగ్రెస్ పార్టీలో ముఖ్య పాత్ర పోషించి,ఇప్పటివరకు నా దృష్టికి వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించేలా నేను పోరాడుతానని అన్నారు.అలాగే మొదటి రోజు నుండి నేటి వరకు నా కోసం పని చేసిన నాయకులకు,కార్యకర్తలకు,మరియు పట్టభద్రులకు నేను రుణ పడి ఉంటాను అని తెలిపారు.

## సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందాం

**-గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రునాయక్**



**వనపర్తి,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ జయంతిని ఈ నెల 15న ఘనంగా జరుపుకుందామని గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో జరుపుకునే జయంతి వేడుకలకు గిరిజన మేధావులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కుల బాంధవులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ పై దాడి బాధాకరం

**-గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెనట్ల మల్లేష్ గౌడ్, గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్ధాంతి నరసింహ గౌడ్**




**మొయినాబాద్,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం)** చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ గారిని పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు పరామర్శించరు. నిజంగా ఇలా ఒక వ్యక్తి పై దేవుడి పేరు చెప్పి దేర్జన్యం చెయ్యడం మహా పాపం, మీకంటూ మ గౌడ కులస్తుల మద్దతు ఏళ్ల వేళలా ఉంటుందని అని ధైర్యం నింపరు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్ ,గ్రామ అధ్యక్షులు చిలుకూరి సుభాష్ గౌడ్,హొయేన్కేపల్లి సత్యనారాయణ గౌడ్, సురేష్ గౌడ్, కృష్ణ గౌడ్, చిన్న మంగళారం విష్ణు గౌడ్, రెడ్డిపల్లి సర్పంచ్ కరుణాకర్ గౌడ్, హిమాయత్ నగర్ రాజు గౌడ్, అజిత్ నగర్ నరేందర్ గౌడ్, నాగిరెడ్డి గూడ అశోక్ గౌడ్, శ్రీరామగర్ పెద్ద మల్లేష్ గౌడ్, తోల్కట్ట మల్లేష్ గౌడ్, చాకలి గూడెం వెంకటేష్ గౌడ్, స్టేట్ యువజన విభాగ అధ్యక్షులు కౌకుంట్ల మల్లేష్ గౌడ్, పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

## హరీష్ రావు ని కలిసిన చండూర్ మున్సిపాలిటీ 4వ వార్డ్ అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ



**చండూరు,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ,ఆరోగ్య శాఖ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ తన్నీరు హరీష్ రావు ని చండూరు మున్సిపాలిటీ 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ కలిశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , నకరికల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ చిరుమర్తి లింగయ్య , చండూరు మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ సన్ షైన్ అధినేత గౌరవ శ్రీ కోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**-ఇండ్ల వద్దకే మన ఇసుక వాహనం ద్వారా తరలింపు.**
**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



**వనపర్తి,ఫిబ్రవరి 13 (ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లాలో అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. ఇసుక పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం నూతన పద్ధతులు అవలంబిస్తోందని అందుకు అనుగుణంగా ఇండ్లు నిర్మించుకొనే వారికి మన ఇసుక వాహనం ద్వారా ఇంటి దగ్గరికే ఇసుక తరలించడం జరుగుతుందని చెప్పారు. ఇసుకకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని 115 రూమ్ నెంబర్ లో సంప్రదించాలని లేదంటే 08545-233525 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కంట్రోల్ రూమ్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఇసుక రీచ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**చర్ల,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):** గురువారం చర్ల మండలం చింతకుంట,మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్ను మరియు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు.ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ మరియు లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు.సొసైటీ సభ్యుల పని వేళలు మరియు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ఎం.మహేష్



**గద్వాల,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని వేముల గ్రామానికి చెందిన ఎం మహేష్ జేఈఈ మెయిన్స్ పేపర్ 1 ఫలితాల్లో 90.85 పర్సంటేజ్ సాధించాడు. విద్యార్థి ఎం.మహేష్ రెజోనెన్స్ ఇన్స్టిట్యూషన్లో చదువుతున్నాడు.విద్యార్థి ఎం.మహేష్ యొక్క తండ్రి ఎం. బాబు,తల్లి ఎం.పద్మ వేముల గ్రామంలో వ్యవసాయదారులు. వారు నిరుపేదలైనప్పటికీ తమ కుమారుడిని ఉన్నత చదువులు చదివించినందుకు, విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఆనంద వ్యక్తం చేశారు.

## భీంగల్ లో గంజాయి పట్టాలంటే,పేకాట ఆడాలంటే వెన్నులో వణుకు పుట్టాలి

**-సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నీలం రవి.**
**-గంజాయి సేవించే,పేకాట ఆడే వారిపై చర్య తీసుకోవాలని ఎస్సై మహేష్ కు వినతి**



**భీంగల్,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం):** భీంగల్ పట్టణంలోని పరిసర ప్రాంతాలలో పేకాట ఆడే వారి పైన, గంజాయి సేవించే వారిపైన చర్య తీసుకోవాలని పట్టణంలోని సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నీలం రవి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేకాట ఆడే వారిపై,గంజాయి సేవించే వారిపై సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ ఉక్కు పాదం మోపుతుందని అన్నారు.ఈ విషయాల్లో ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసినా పటించుకునేది లేదు అని కమిటీ రాజకీయాలలో ఉండొచ్చు.. ఉండకపోవచ్చు అని తెలుపుతూ గంజాయి పట్టాలంటే భీంగల్ ప్రాంతంలో వెన్నులో వణుకు పుట్టాలి అని సర్వ సమాజ్ కమిటీ సభ్యులందరూ సీరియస్ గా ఉన్నత అధికారులకు లెటర్ ద్వారా తెలపడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువకులు దానికి బానిసై అమ్మ నాన్న చెప్పింది వినకుండా వారి ఆరోగ్యాన్ని ఖరాబ్ చేసుకుంటున్నారు అని భవిష్యత్తులో ఈ గంజాయి మహమ్మారి మన పిల్లలకి కూడా అలవాటు చేసే విధంగా మారుతుందని అందుకే అందరూ ఏకమై గంజాయి పై ఉక్కు పాదం మోపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పేకాట ఆడుతూ కొన్ని కుటుంబాలు సర్వనాశనం అవుతున్నాయని అధిక వడ్డీకి తెచ్చుకొని దాని మీద ఉన్న వ్యామోహంతో కుటుంబాల్ని చిందరవందర చేసుకుంటున్నారని కమిటీ సభ్యులందరూ ఉన్నత అధికారులకు తెలపడం జరిగిందని అన్నారు.

## నాటు సారా స్థావరాల పై విస్తృత దాడులు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు



**ఖానాపూర్,ఫిబ్రవరి 13(ప్రజాక్షేత్రం:** నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఖానాపూర్ మండలంలోని నాజితాండ, బోటిమీది తండా, మంగళ వారి పేట గ్రామాలలో నర్సంపేట ఎక్సైజ్ అధికారులు వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలను నిర్వహించి 57 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 1300 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో స్టేట్ టాస్క్ ఫోర్స్ సిఐ వెంకటేశ్వర్లు, ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగయ్య, నర్సంపేట సీఐ నరేష్ రెడ్డి, స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎస్సై శివకృష్ణ, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రజిత, వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ & ఓపెన్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపనలు

**-ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ జిల్లా పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో 1 వ వార్డ్, 08 వ వార్డ్, 13 వ వార్డ్ ,17 వ వార్డ్ , 22 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు ఓపెన్ డ్రైనేజ్ పనులకి భూమి పూజ చేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తాము అని అన్నారు.. వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ తీగల సునేంద్ర, కావలి శ్రీను,జక్కా రాజు, బాదం సునీత నరేందర్, నిజాం ,విజయ భాస్కర్, అప్పల శ్రీను. రేణు బాబు వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు డైరెక్టర్ శేఖర్,తీగల జగదీష్, జహంగీర్, ప్రవీణ్,పిడికిళ్ల శ్రీను ,పాపమ్మ,హరీష్ గౌడ్,అధికారులు, సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి వద్ద మంత్రి పొంగులేటికి స్వాగతం పలికిన కొత్వాల



పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ములకలపల్లి మండల మాజీ జడ్పిటిసి బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు కుమార్తె వివాహం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్–1 లో జరిగిన సందర్భంగా పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసియర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులువెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన శివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూజలు

**-పాల్గొన్న ఎమ్మెల్యేలు జారే ,తెల్లం , టీపీసీసీ నాగా సీతారాములు**



పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి వద్ద నిర్మించిన నూతన శివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన పంక్షన్ హాలుని సందర్శంచి ఆయనకి శాలువా కప్పి అభినందించారు. ఈ పూజల్లో మంత్రి వెంట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , తెల్లం వెంకట్రావు గటీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, దేవాలయ మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, శ్రీనివాసరెడ్డి, బాదర్ల జోషి, చింతా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కూతురు వివాహానికి హాజరై ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు.



మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని భీమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 19 96- 97 పదవ తరగతి విద్యార్థులు తమ స్నేహితురాలి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి 50 వేల రూపాయలను అందజేసి బాసటగా నిలిచారు. ఈ విషయాన్ని శుభకార్యానికి హాజరైన ఏ.శ్రీనివాస్, సి.రవీందర్, టి. శంకర్, ఎన్.పేతురు, ఐ.సుజాత, భారతి, డి. రాధిక, కే.రాధిక,డి.శంకర్, కృష్ణమూర్తి,రవి ,కొమురయ్య , హర్షధ్వనాలతో సంతోషాన్ని పంచుకున్నారు.

## భీమారంలో గుడుంబా స్థావరాలపై దాడి.



మంచిర్యాల జిల్లా, భీమారం గ్రామ శివారు లో గుడుంబా కాస్తున్నట్టు పక్కా సమాచారం మేరకు, పోలీసులు ఎక్సైజ్ అధికారులతో కలిసి దాడి చేశారు. అక్కడ రెండు లీటర్ల గుడుంబా మరియు సుమారు 70లీటర్ల బెల్లం పానకం మరియు గుడుంబా తయారీకి సంబంధించిన ముడి సరుకు లభించినట్లు భీమారం ఎస్సై కె.శ్వేత తెలిపారు. ఇందులో కానిస్టేబుల్ సత్తి రెడ్డి,అశోక్, నిహాల్, రాజకుమార్ మరియు ఎక్సైజ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శులకు సమీక్షా సమావేశం.



మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు సమక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్, మరియు జాయింట్ కలెక్టర్ మంచిర్యాల ఆదేశాల ప్రకారం జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములు ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక శిబిరాలు మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని జైపూర్ మండల పరిధిలోని దివ్యాంగులు అందరు తేది 17.02.2025 రోజున ఉదయం 9:00 గం.ల నుండి సాయంత్రం 5:00 గం.ల వరకు నిర్వహించే శిబిరానికి హాజరయ్యేలా తగు ఏర్పాట్లు చేసుకోవాలి. వారు వచ్చేటప్పుడు యుడి ఐ డి కార్డు, సదరం వైద్య ధ్రువపత్రము, ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, 16 సం.ల కన్నా తక్కువ వయస్సు ఉన్నవారు కాకుండా, రెండు ఫొటోలు తీసుకొని రావాలి. ఇట్టి విషయాన్ని గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలి అని సూచించారు. మరియు ఇంటి పన్ను వసూలు వేగవంతం చేసి అన్ని గ్రామ పంచాయతీలలో తేది:- 20.02.2025 వరకు 100 శాతం ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలి అని సూచించారు. ప్రతీ గ్రామ పంచాయతీ నందు పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలి అని అన్నారు. జైపూర్ మండలంలోని వేలాల జాతర నిర్వహణ కొరకు ప్రతీ గ్రామ పంచాయతీ నుండి %ఎజూష% వర్కర్స్,ట్రాక్టర్ మరియు ట్యాంకర్ లను సిద్ధంగా ఉంచుకోవాలి. అని తెలపడం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపు రావు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలో టాటా మ్యాజిక్ బైక్ యాక్సిడెంట్ కాగా బైక్ మీద ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా అదే మార్గంలో ప్రయాణిస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్షతగాత్రులను చూసి కార్ వెక్కించి హాస్పిటల్ కి తరలించారు అనంతరం డాక్టర్ కి ఫోన్ చేసి ప్రమాదానికి గురైన ఇద్దరు వ్యక్తులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నీ ప్రజలు అభినందించారు

## కుకునూరు గ్రామపంచాయతీ ని సందర్శించిన ఎంపీఓ.



మంచిర్యాల జిల్లా, జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు జైపూర్ మండలం కనుకూర్ గ్రామ పంచాయతీనీ సందర్శించడం జరిగింది. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. ఇంటి పన్ను వసూలు వేగవంతం చేసి వసూలైన రూపాయలను ఎప్పటికప్పుడు చలానా ద్వారా గ్రామ పంచాయతీ సాధారణ నిధికి జమ చేయాలని, ఈనెల చివరకు వరకు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియ చేసినారు. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన 7 రిజిష్టర్లను పరిశీలించారు. సెగ్రిగే షన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని సూచించారు . నర్సరీని పరిశీలించి మొక్కలు వంద శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి %దీ%. సురేందర్ కి సూచించడం జరిగింది.

## గూగుల్ పై ఆధారపడే విద్యార్థులుకు - సొంత పరిజ్ఞానం నశించే ప్రమాదమా?

నేటి తరం విద్యార్థులు ఏ చిన్న విషయం తెలిసుకోవాలన్నా గూగుల్‌నే ఆశ్రయిస్తున్నారు. ఈ సాంకేతిక పురోగతి వారికి సులభతరమైన మార్గంగా అనిపిస్తున్నప్పటికీ, దీని ప్రభావం స్వంత ఆలోచన శక్తి, విశ్లేషణా సామర్థ్యాలపై తీవ్రంగా పడుతోంది. విద్య అనేది కేవలం సమాచారాన్ని సేకరించడమే కాదు, అభ్యాసం, పరిశీలన, అర్థం చేసుకోవడం, ఆచరణలో పెట్టడం వంటి అంశాలను కూడా కలిగి ఉండాలి. అయితే, గూగుల్ ఆధారపడే విద్యా విధానం వలన విద్యార్థులు తమ మేధస్సును సరిగ్గా ఉపయోగించకుండానే రెడీమేడ్ సమాధానాలను ఆశ్రయించే స్థితికి చేరుతున్నారు.



**గూగుల్‌పై అధికంగా ఆధారపడటంతో వచ్చే సమస్యలు**

1. స్వంత ఆలోచన శక్తి తగ్గిపోవడం

విద్యార్థులు స్వయంగా ఆలోచించకుండా, సమస్యల పరిష్కారాన్ని వెంటనే గూగుల్‌లో వెతుకుతుండటం వారి విశ్లేషణా సామర్థ్యాన్ని హరించేస్తోంది. సమస్యను అర్థం చేసుకోవడం, దానికి పరిష్కారం కనుగొనడం వంటివి నెమ్మదిగా తగ్గిపోతున్నాయి.

2. స్మరణశక్తి తగ్గడం

"గూగుల్‌లో వెతికితే ఏ విషయమైనా వెంటనే దొరుకుతుంది" అన్న భావన విద్యార్థుల్లో ఏర్పడింది. దీని కారణంగా గుర్తుంచుకోవాలనే అవసరం తగ్గిపోతుంది, ఫలితంగా మస్తిష్కం పూర్తిగా ఆధారపడే స్థితికి చేరుతుంది.

3. తప్పు సమాచారాన్ని నమ్మే అవకాశం

ప్రతి సమాచారం నమ్మదగినది కాదు. వాస్తవికతను పరిశీలించే అలవాటు లేకుండా పోతే, తప్పుడు సమాచారం ఆధారంగా అభిప్రాయాలను ఏర్పరచుకునే ప్రమాదం ఉంది. ఇది విద్యార్థుల అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారుతుంది.

4. చదువుపై ఆసక్తి తగ్గిపోవడం

స్వయంగా కష్టపడి నేర్చుకోవడం కన్నా, వేగంగా సమాధానాలు పొందడం సులభమైన మార్గంగా మారింది. దీని వల్ల విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి తగ్గి, పుస్తకాల పట్ల ఆసక్తి కోల్పోతున్నారు.

5. క్రియాశీల అభ్యాసం క్షీణించడం

అనుభవం ద్వారా నేర్చుకోవాల్సిన విషయాలను కేవలం గూగుల్‌లో చదవడం వల్ల ఆచరణాత్మక జ్ఞానం పెరగదు. చేతులు కాలకపోతే పాకం రాదు అన్నట్లు, స్వయంగా ప్రయత్నించకపోతే, ఏదీ మిగలదు.

**ఇప్పటి విద్యార్థులు ఏం చేయాలి?**

- గూగుల్‌ను మార్గదర్శకంగా ఉపయోగించాలి, అసలు ఆధారంగా కాదు.
- స్వయంగా ఆలోచించి, ప్రాక్టికల్ గా విశ్లేషించే ప్రయత్నం చేయాలి.
- పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలి.
- గురువుల మార్గదర్శకాన్ని అనుసరించి, సంశయాలను వారి సహాయంతో నివృత్తి చేసుకోవాలి.
- తప్పనిసరి అవసరాల్లో మాత్రమే గూగుల్ సహాయాన్ని తీసుకోవాలి.

గూగుల్ విద్యార్థులకు సహాయకారిగా ఉపయోగపడుతుందే గానీ, అంతటా దానిపై ఆధారపడితే, భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలు తగ్గిపోతాయి. నిజమైన విజ్ఞానం అంటే కేవలం సమాచారం కాకుండా, ఆలోచన, పరిశీలన, సృజనాత్మకత కలిగి ఉండాలి. కాబట్టి, గూగుల్ ఆధారపడే విద్యాబద్ధత కాకుండా, అసలు విజ్ఞానం సంపాదించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలి. ఇదే వారి భవిష్యత్తును మరింత శక్తివంతం చేస్తుంది.

## జగిత్యాలలో అయోధ్య రామమందిర పూజారి మృతి పై సంతాపం!



అయోధ్య రామ మందిర ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ మృతి పట్ల వారికి నివాళులు అర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %ూజూ% రాజు. అయోధ్య రామ మందిర ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ కన్నుమూత వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ సత్యేంద్ర దాస్ మహారాజ్ మరణం అత్యంత విచారకరం అని.. ఆధ్యాత్మిక ప్రపంచానికి ఆయన మృతి తీరని లోటని చెప్పుకొచ్చారు. శ్రీరాముడు ఆయన పాదాల వద్ద స్థానం కల్పించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఆయన జీవితమంతా రామ్ లల్లా పాదాల వద్దే గడిచిందని గుర్తు చేశారు. సత్యేంద్ర నాథ్ సద్గుణవంతుడని.. శ్రీరామ మందిర ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ ఆరవ లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ బాసెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లో ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం



ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డి చిన్నమైల్ గారు జగిత్యాల పట్టణంలో గురువారం ఉదయం వాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి తమని గెలిపించగలరని కోరడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాల పట్టణం మున్సిపల్ పార్కు, కాలేజీ గ్రౌండ్ రామాలయం తదితర స్థలంలో మార్నింగ్ వాకర్స్ ను కలిసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దొరిశెట్టి మమత, బిజెపి కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టులో జడ్జిపై చెప్పు విసిరిన ముద్దాయి

**-పోక్సో కేసులో ఒక వ్యక్తికి జీవితఖైదు**

**-తనను దోషిగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక చెప్పు విసిరిన వైనం**

**-నేరస్తుడిని చితకబాదిన న్యాయవాదులు**




హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. జీవిత ఖైదు పడిన ఓ నేరస్తుడు కోపం తట్టుకోలేక జడ్జి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. పోక్సో కోర్టు న్యాయమూర్తిపై చెప్పు విసిరాడు. పోక్సో కేసులో తనను జడ్జి దోషిగా ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోయాడు. జడ్జిపై చెప్పు విసిరాడు. జరిగిన ఘటనతో అక్కడున్న వారంతా షాక్ కు గురయ్యారు. కోర్టులో ఉన్న న్యాయవాదులు నేరస్తుడిని పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## కోమటికుంటలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన హైడ్రా

**-మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని కోమటికుంటలో అక్రమ కట్టడాలను తొలగించిన హైడ్రా**

**-కోమటికుంట %ఖీూ% పరిధిలో ఉన్న నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు చేసిన స్థానికులు**



ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో పూర్తి స్థాయి విచారణ చేపట్టిన హైడ్రా కోమటి కుంట చెరువు పరిధిలో నిర్మించిన ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్వెన్షన్ కు ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవని వెల్లడి హైడ్రా నోటీసులపై హైకోర్టును ఆశ్రయించిన ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్మెన్షన్ ప్రతినిధులు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా చెరువు %ఖీూ% పరిధిలో నిర్మించిన వాటిని కూల్చివేయాలంటూ హైకోర్టు తీర్పు 30 రోజుల సమయం కావాలని హైకోర్టును కోరిన ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్మెన్షన్ ప్రతినిధులు 30 రోజులు గడిచినా వాటిని తొలగించక పోవడంతో రంగంలోకి దిగి కూల్చివేతలు జరిపిన హైడ్రా

## నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించనున్న కార్తీక పిల్లల హాస్పిటల్.

**-డాక్టర్ నీరుమల్ల అరవింద్ ను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన ఆర్యవైశ్య ప్రతినిధులు...**



కరీంనగర్: కరీంనగర్ పట్టణం లోని కార్తిక పిల్లల హాస్పిటల్ డాక్టర్ నీరుమల్ల అరవింద్ తండ్రి లేని , నిరుపేద వైశ్య పిల్లలకు 12 సంవత్సరాల వరకు ఉచితంగా ఓపి కన్సల్టేషన్ , పరిమితమైనమందులుఉచితంగాఅందించనున్నారు. సహృదయంతో నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు కోసం వైద్యులు అరవింద్ ముందుకు రావడం గొప్ప విషయం, సంతోషకరమని ఆర్యవైశ్య నేతలు అన్నారు. ఈ మేరకు వైద్యులు అరవింద్ ను కృతజ్ఞతలు తెలియజేశారు .. ఇట్టి కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి వాసవి కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్ , ఆర్సి పాత రాధా కిషన్ ,వేణుగోపాల్ పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి , పట్టణ ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ ఉన్నారు.

## ఇసుక రీచ పాయింట్ లో తనిఖిలు





కరీంనగర్ మానకొండూరు మండలం ఊటూరులోని ఇసుక రిచ్ పాయింట్ వద్ద రవాణా, రెవిన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు గురువారం తనిఖీలు చేశారు. రీచ్ రికార్డులను పరిశీలించారు. ఇసుక యార్డుకు వాహనాలు వెళ్లే దారిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అనుమతి కంటే ఎక్కువ లోడును తరలిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, ఎంవిఐ రవి కుమార్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కందిమల్ల రాజిరెడ్డికి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఘన నివాళి



యాపాలగూడ గ్రామం శోకసంద్రంలో మునిగింది. ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కందిమల్ల రాజిరెడ్డి ఈ నెల 10న అనారోగ్యంతో కన్నుమూశారు. అమెరికాలో నివసిస్తున్న ఆయన కుమారుడు రాక ఆలస్యం కావడంతో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. కందిమల్ల రాజిరెడ్డికి చివరి వీడ్కోలు పలికేందుకు తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి స్వయంగా హాజరయ్యారు. రాజిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ, "రాజిరెడ్డి గారు నా రాజకీయ ప్రస్థానంలో మొదటి నుంచి అత్యంత విశ్వసనీయ అనుచరుడిగా ఉన్నారు. ఆయన సేవా స్ఫూర్తి, పార్టీ పట్ల నిబద్ధత చిరస్మరణీయమైనవి," అని సంతాపం వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి వెంకట్రెడ్డి రాజకీయ జీవితం గుణాత్మకతకు ప్రతీక. పార్టీకి అందించిన విశిష్ట సేవలు, నాయకత్వంలో చూపిన విశ్వాసం, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం. ఆయన నెరవేర్చిన అనేక అభివృద్ధి పనులు ప్రజల్లో ఆయనపై ఉన్న ప్రేమను స్పష్టంగా వ్యక్తపరుస్తాయి. మానవత్వం, సానుభూతి, సహృదయం ఆయనకు పర్యాయపదాలు. అనుచరులను కుటుంబ సభ్యులుగా చూసే ఆయన వ్యక్తిత్వం ఎంతో మందికి ఆదర్శప్రాయమైంది. కందిమల్ల రాజిరెడ్డితో ఆయనకున్న బంధం ఒక విశిష్టమైనది. ఇది కేవలం రాజకీయ బంధం కాకుండా, గుండెలను కలిపిన మానవతా బంధం. రాజిరెడ్డికి ఇచ్చిన మాటను చివరి వరకూ నిలబెట్టుకున్న కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాజిరెడ్డి గారి మృతితో కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయింది. అయితే, ఆయన అడుగుజాడల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కొనసాగుతారని, వారి సేవలు ప్రజలకు మరపురానివి అని అందరూ విశ్వసిస్తున్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించడమే నిజమైన దేశభక్తి



గురువారం సాయంత్రం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని సీపీఐ ప్రాంగంలో భారత రాజ్యాంగం – నేటి సమస్యలు అంశంపై ప్రేస్ మీట్ జరిగింది. ఇందులో జమాతే ఇస్లామీ ఇంద్ జిల్లా ప్రెసిడెంట్ ఇలియాస్ అహ్మద్ ఖాన్, సీపీఐ నేత విశ్వనాథం, మహ్మద్ మసుద్ అలీ, గోపం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ కోరుట్ల నాయకులు కొండబత్తిని శ్రీహరి,పిట్టల నారాయణ ముదిరాజ్, "నేటి ఉదయంఎడిటర్ జర్నలిస్ట్ మామిడి రాజు,గన్నారపు శంకర్, సత్యనారాయణ, అడ్వకేట్ ప్రేమసాగర్, ముంబై నాయకులు సూలం బాబురావు, నిమ్మ ముత్యాలరావు, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వర్తమానంలో దేశ ప్రజల రాజ్యాంగ హక్కులు అధికారాలు అరించబడుతున్నాయని, ప్రశ్నించే గొంతుకలు అణచివేయ బడుతున్నాయి. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణీయ మతోన్మాదం దేశ పౌరుల్ని విడదీసి హత్యకాండలు సాగుతున్నాయి. అయితే నేడు ప్రజల పక్షాన నిటారుగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి యని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆరంభంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సమసమాజం పోరాట యోధులు భగత్ సింగ్ లకు జైజైలు తెలుపుతూ ప్రెస్ మీట్ ప్రారంభించారు. చివర్లో భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, రాజ్యాంగం అజేయం అంటూ నినాదాలు చేశారు.

## మహిళా సాధికారత, సఖి సేవలపై అవగాహన కల్పించాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**




మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సఖి కేంద్రం, మహిళా సాధికారత విభాగం సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సఖి కేంద్రం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మేనేజ్మెంట్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సఖి సేవలను గురించి అందరికీ తెలిసేలా ప్రజలు సందర్శించే స్థలాలలో, కలెక్టరేట్ ప్రాంగణంలో బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. వయోవృద్ధుల సమస్యలపై ఆర్డీవో కార్యాలయానికి, ప్రజావాణికి వస్తున్న వారికి అవసరమైన సహాయం, కౌన్సిలింగ్ అందించాలని ఆదేశించారు. సఖి కేంద్రానికి వచ్చే బాధిత మహిళలకు ఏదైనా సహాయం కావాలంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పనిచేసే ప్రదేశాలలో మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన ఐసిసి కమిటీల గురించి తెలిసే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసులు కూడా ఈ కౌన్సిలింగ్లో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి కొంతమంది మత్తు పదార్థాలకు అలవాటు పడడం బాధాకరమని అన్నారు. విద్యాశాఖ, పోలీసులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలకు ఉత్తమ విలువలు నేర్పించాలని, కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా చూసేందుకు మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని అన్నారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం, మహిళా సాధికారత కేంద్రం సేవలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి కే.సబితా, బీఎండబ్ల్యూఓ పవన్ కుమార్, డీఈఓ జనార్ధన్, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యుల లొంగుబాటు

**-నిషేదిత %జూX% మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 బి ఎన్ %ఽ% 141 బి ఎన్ సి ఆర్ పి ఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి మరియు ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని (19) మంది మావోయిస్టులు ఈ గురువారం నాడు జిల్లా ఎస్పీ ఎదుట నింగి పోయారు

**లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:**

నరోటి మనీష్ ,మడివి నంద, మడివి హండా, మడివి హడమ, మడకం దేవ ,కలుమ ఐత , పోడియం సమ్మయ్య ,పోడియం నగేష్ ,సోడి హర్జాన్ , పోడియం అడుమ, మడకం ఉంగా , కుంజం మాస , మిర్గం సుక్కయ్య, మడివి ఇడుమయ్య, సల్వం వెంకట్, సల్వం శంకర్, మడివి కోస, దిద్దో సూల, సోడి ఇడుమ

జిల్లా పోలీసుల ఆద్వర్యంలో జనవరి నెలలో చర్లలో అజ్ఞాత మరియు లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబ సబ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని, కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడపాలని పోలీస్ అధికారులు తెలిపారు. ఆ కార్యక్రమంలో (22) మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.

## భారతదేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుంది.

**-మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు..**

**-స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి ప్రశంసనీయం...**




దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని , దేశాన్ని , పౌరులను అన్ని విధాలుగా స్వతంత్రంగా, స్వావలంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థుల కు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబి వైపు భారత్ ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయి కృష్ణ లు మాట్లాడుతూ పెట్టుబడి , ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చన్నారు . ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ , భారతదేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మనిర్భర్ భారత్ అవకాశాల అంతరంగాన్ని సృష్టిస్తుందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో , చేతితో తయారుచేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సెమినార్ సభాధ్యక్షులు , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సంఘ చాలక్ సి. ఎ. నిరంజనాచారి, వి హెచ్ పి ప్రాంత టోలిసభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు. భారతదేశ వైద్యవృత్తి గొప్పదనాన్ని వివరించారు. అనుసరించాల్సిన విధానాలను, సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

## కొంపల్లి కాస హొటల్ లో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరణ:ఛైర్మెన్ కొప్పుల విజయ్ కుమార్ నేతృత్వ%శీ%లో నిర్వహించబడుతున్న సంస్థ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ డా . లోయపల్లి నరసింగ్ రావు ఆవిష్కరించారు. తధానంతరం నరసింగ్ రావు మాట్లాడుతూ సంస్థ ప్రతినిధులు చేస్తున్న ఎన్నో గొప్ప గొప్ప సేవాకార్యక్రమాలు తెలుసుకొని వారికి అభినందనలు తెలిపారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్,హైదరబాద్ సిటి ఛైర్మన్ సతీష్ కుమార్, ఉమెన్ వింగ్ ఛైర్మన్ దుర్గ భవాని, శ్రీ హర్ష, డా.శశిధర్,గోవర్ధిని, రామాంజనేయులు పాల్గొన్నారు.

## వీరబద్రియ కుల సంఘ కార్యాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవేందర్ రాజు



పటాన్చెరు పట్టణంలోని వీరబద్రియ కుల సంఘ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో పటాన్చెరు మాజీ సర్పంచ్, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ దేవేందర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ప్రతినిధులు, నాయకులు, యువత హాజరైయ్యారు. దేవేందర్ రాజు గమాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయం కీలక భూమికను పోషించనుంది. ఈ కార్యాలయం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి సేవలు అందించేందుకు వీలవుతుంది. సంఘ సభ్యుల అభివృద్ధికి, ఐక్యతకు ఇది మైలురాయిగా నిలుస్తుంది అని అన్నారు. ఈ శుభకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వీరబద్రియ కుల సంఘ సభ్యులు, నిర్వాహకులు, స్థానికులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సినిమా

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

ప్రజాక్షేత్రం




# తనకు రాజకీయాలతో పనిలేదు



నటుడు సాయిధరమ్ తేజ్ చిరంజీవి గురించి ఎలాంటి కామెంట్స్ చేశారు? రాజకీయాల్లోకి ఎంట్రీ పై సాయి ధరం ఎలాంటి వ్యాఖ్యలు చేశారు? చిరంజీవితో కలిసి ఎప్పుడు నటించబోతున్నారు? సంబరాల ఏటిగట్టు సినిమా గురించి సాయిధరమ్ తేజ్ ఎలాంటి వ్యాఖ్యలు చేశారో తెలుసా? ఆళ్లగడ్డ మండలం అహోబిలం లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని సినీ హీరో సాయి ధరమ్ (దుర్గ) తేజ్ దర్శించుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామికి సాయి దుర్గ తేజ్ తో ప్రత్యేక పూజలు ఆలయ వేద పండితులు నిర్వహించారు. దర్శన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆర్చకులు సాయి ధరం తేజ్ కి అందజేశారు. అనంతరం సాయి ధరం తేజ్ మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను నటించబోయే సంబరాల ఏటిగట్టు సినిమా అప్డేట్స్ చెప్పుకొచ్చారు. యువత బైక్ పై వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. తన పెద్ద మామయ్య మెగాస్టార్ చిరంజీవితో నటించాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ తనకు రాజకీయాలతో పనిలేదని ప్రస్తుతానికి ఈ పూటకు భోజనం చేస్తే చాలు అనుకుంటానని, మాట్లాడినంత ఈజీ కాదు రాజకీయం చేయడం అని అన్నారు. తనకు దగ్గరుండి చూసుకున్న డిపార్ట్మెంట్ కు ఆలయ సిబ్బందికి స్వాగతించిన మెగా అభిమానులకు జనసేన నాయకులకు మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## తెనాలి రామకృష్ణగా నాగచైతన్య?



శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. తండేల్ తో బ్లాక్ బస్టర్ కొట్టిన నాగ చైతన్య త్వరలో తెనాలి రామకృష్ణగా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. దివంగత అక్కినేని నాగేశ్వరరావు పోషించిన పాత్రల్లో తెనాలి రామకృష్ణ చాలా ముఖ్యమైనది. శ్రీకృష్ణదేవరాయలుగా ఎన్టీఆర్ నటించినా, ఏఎన్ఆర్ తన నటనా నైపుణ్యంతో అదరగొట్టి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. రామలింగడు ఎలా ఉంటాడో అనేది పుస్తకాల కంటే ఎక్కువగా ఏఎన్ఆర్ రూపంలోనే ప్రేక్షకుల మనసుల్లో ముద్రపడ్డాడు. అప్పటి నుంచి ఈ పాత్రను మరొకరు పూర్తి స్థాయిలో పోషించలేకపోయారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ కథ మరోసారి తెరపై రాబోతుందన్న వార్త సినీ అభిమానులను ఆశ్చర్యపరిచింది. తండేల్ సక్సెస్ మీట్‌లో దర్శకుడు చందూ మొండేటి మాట్లాడుతూ.. త్వరలో ఓ చారిత్రాత్మక చిత్రం తెరకెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే మొదలైందని, ఇప్పటి ప్రేక్షకులకు తెనాలి రామకృష్ణ కథను ఎలా చెప్పాలనే దానిపై ప్రత్యేకంగా పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన బ్యానర్, బడ్జెట్ వంటి వివరాలు ఇంకా వెల్లడించకపోయినా, నాగచైతన్య తెనాలి రామకృష్ణగా కనిపించనున్నాడా? అన్న ప్రశ్న ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయింది. నాగార్జునకు అన్నమయ్య, శ్రీరామదాసు, షిరిడి సాయి వంటి బయోపిక్‌లతో మంచి గుర్తింపు వచ్చినట్టు, నాగచైతన్యకు ఈ సినిమా కెరీర్‌లో ఓ క్లాసిక్‌గా మిగిలిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పుడు తెనాలి రామకృష్ణ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## విజయ్ దేవరకొండ 'వీడీ12'.. టైటిల్ అదిరిపోయింది



టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న తాజా చిత్రం 'వీడీ 12'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. వీడీ12 టైటిల్ రివీల్ చేయడంతో పాటు టీజర్ విడుదల చేశారు. అయితే ఈ సినిమా టీజర్‌కు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్పారు. తాజాగా విడుదలైన టీజర్ రౌడీ హీరో ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. అయితే ఈ సినిమాకు కింగ్‌డమ్ అనే టైటిల్ ఖరారు చేశారు మేకర్స్. అలాగే వీడీ12 మూవీకి హిందీ టీజర్‌కు యానిమల్ హీరో రణ్‌బీర్ కపూర్ తన వాయిస్ అందించారు. తమిళంలో స్టార్ హీరో సూర్య వాయిస్‌తో టీజర్ విడుదల చేశారు మేకర్స్. మూడు భాషల్లో ముగ్గురు స్టార్ హీరోల వాయిస్‌తో టీజర్‌ను విడుదల చేయడం విశేషం. తాజాగా రిలీజైన టీజర్ చూస్తే ఫుల్ యాక్షన్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ టీజర్‌లో విజయ్ దేవరకొండ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో విజయ్ యాక్షన్ సన్నివేశాలు, ఎమోషన్స్ ఆడియన్స్‌ను కట్టిపడేసేలా ఉన్నాయి. ఈ టీజర్‌తో కింగ్‌డమ్‌పై అభిమానుల్లో భారీగా అంచనాలు పెంచేసింది. జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ అందించడం మరోస్థాయికి తీసుకెళ్లింది. ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా ఎదురుచూసిన అభిమానులకు ఆ కోరిక నేటితో తీరింది. 'జెర్సీ' వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమా సూపర్ హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. కాగా.. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు. ఈ కింగ్‌డమ్ చిత్రాన్ని ఈ ఏడాది వేసవిలో మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కుప్పకూలిన డైరెక్టర్..ఏమైంది?





ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకుడు అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'తల'. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగింది. అయితే ఈవెంట్‌కి వచ్చిన అమ్మ రాజశేఖర్ సడెన్‌గా కిందపడిపోవడంతో కాసేపటి వరకు అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. సడెన్ గా కింద పడిపోవడంతో డెరెక్టర్ అమ్మ రాజశేఖర్ ఏమయ్యిందని స్టేజిపై ఉన్నవారిలో ఆందోళన మొదలయ్యింది. కాసేపటికి ఆయన తిరిగి స్పృహలోకి వచ్చి, కాసేపు క్రింద అలాగే కూర్చుండిపోయారు. మంచి నీళ్లు తాగి కొద్ది సేపు రెస్ట్ తీసుకుని రిలీఫ్ అయ్యారు. హైబీపీ కారణంగానే అమ్మ రాజశేఖర్ కింద పడిపోయినట్లు తెలుస్తోంది. కాసేపటికే కోలుకొని స్టేజ్ మీదకు రావడంతో టీమ్ అంతా ఊపిరి పీల్చుకుంది. అనంతరం తల సినిమా గురించి మాట్లాడుతూ.. మూడు నాలుగు నెలలుగా స్ట్రెస్ గా ఉన్నాను. అయినా చాలా హ్యాపీగా ఉన్నాను. ఇది నాకు ఛాలెంజింగ్ మూవీ. లైఫ్ లో చాలా స్ట్రగుల్ చూశాను. ఆ టైమ్ లో అమ్మ రాజశేఖర్ కు ఏమైంది అన్ని ప్రశ్నించిన అందరికీ ఈ మూవీతో సమాధానం చెబుతాను. నాలాగే నా కొడుకు రాగిన్ రాజ్ ను కూడా ఆశీర్వదించాలి. హిట్ తరవాత అందరి గురించి మాట్లాడతాను. శ్రీనివాస్ గౌడ్ గారి చేసిన సపోర్ట్ లైఫ్ లాంగ్ మర్చిపోను. మీ లాంటి మంచి వారి కోసమైనా ఈ సినిమా హిట్ కావాలి. 14న విడుదలవుతోన్న తల చిత్రాన్ని మీరంతా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.." అన్నారు.

హీరో రాగిన్ రాజ్ మాట్లాడుతూ.. "తల కథ మా నాన్న(అమ్మ రాజశేఖర్) నాకు రెండేళ్ల క్రితం చెప్పారు. ఆ కథ నుంచి మీ ముందు కొత్త యాక్టర్ గా పరిచయం అవుతున్నాను. నాకు మీ అందరి ఆశీర్వాదాలు కావాలి. ఈ సినిమా కోసం మేమంతా చాలా కష్టపడ్డాం. 14న ఈ చిత్రాన్ని అందరూ చూడండి. ఈ మూవీకి మా నాన్న స్ట్రాంగ్ పిల్లర్ గా ఉన్నారు. నేను కొత్తవాడిని అని అందరూ నాకు చాలా నేర్పించారు. యాక్షన్ సీక్వెన్స్ లలో చాలా దెబ్బలు తగిలాయి. ఈ కథ చూస్తే నా వయసు 18యేళ్లు. ఆ వయసు అబ్బాయి అమ్మ సెంటిమెంట్ తో ఏ లెవల్ కు వెళతాడు అనేది మెయిన్ ప్లాట్. దీంతో పాటు యాక్షన్, రొమాన్స్ అన్ని అంశాలూ ఉన్నాయి. అందరూ ఈ చిత్రాన్ని చూస్తే అమ్మ రాజశేఖర్ ఈజ్ బ్యాక్ అంటారు.." అన్నాడు.




## చీర, హై హిల్స్ వేసుకొని ఫైట్ చేశా

'ఆర్టిస్ట్ గా కొన్ని పాత్రలు చేయాలని ప్రతి నటుడికి ఉంటుంది. భామనే సత్యభామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో సినిమాలు చూసినప్పుడు ఆర్టిస్టుగా ఇలాంటి గెటప్ చేయాలని ఉండేది. అలాగే ఆడియన్స్ ఇప్పుడు కొత్త కథలని, థీమ్స్ ని కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాలురాక దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతుంది. ఈ జనరేషన్ లో ఒక హీరో అమ్మాయి పాత్ర వేయడం గత 20 ఏళ్లుగా మనం చూడలేదు. ఆ లోటుని భర్తీ చేయాలని ఒక మంచి కథ రావడంతో 'లైలా' చేయడం జరిగింది' అని అన్నారు హీరో విశ్వక్ సేన్. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'లైలా'. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఫిబ్రవరి 14న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా విశ్వక్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

తొలిసారి ఈ సినిమా కోసం లేడీ గెటప్ వేశాడు. మెకప్‌కే దాదాపు రెండున్నర గంటల సమయం పట్టేది. మేకప్ ఆర్టిస్ట్ నిక్కీ ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాలేదు. చాలా నేచురల్ గా వచ్చింది. లైలా క్యారెక్టర్ లో ఫైట్ కూడా చేశాను. చీర, హై హిల్స్ లో ఫైట్ ఎంత కష్టంగా ఉంటుందో మీరే ఊహించుకోండి. దాన్ని ఒక స్టైల్ లో చేసాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. లైలా పాత్రతో పాటు సోను మోడల్ క్యారెక్టర్ కూడా అందరికి నచ్చుతుంది. పబ్లిసిటీలో లైలా డామినేట్ చేస్తుంది. స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు మాత్రం సోను క్యారెక్టర్ ని కూడా చాలా ఇష్టపడతారు. ఫస్ట్ హాఫ్ లో సోను మోడల్ లైఫ్ స్టైల్ ని తన క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ కథ చెప్పినంత సేపు విపరీతంగా ఎంజాయ్ చేశాను. ఇలాంటి నవ్వులు జనాలకి ఎందుకు ఇవ్వకూడదని అనిపించింది. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ చాలా సీరియస్ గానే వింటాను. కానీ ఈ కథ విన్నప్పుడు మాత్రం చాలా ఎంజాయ్ చేశాను. ఇది అడల్ట్ సినిమా కాదు. యూత్ ఫుల్ కంటెంట్‌తో తెరకెక్కించాం. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాకి లిరిక్స్ రాశాను. 'మొహమాటం ఏమీ లేదు. నేను రాస్తాను. బాగుంటే పెట్టుకోండి 'అని డైరెక్టర్ తో చెప్పాను. ఆయనకి పెట్టడం జరిగింది. నాకు రాయడం ఇష్టం. లైలా గెటప్ లో నన్ను చూసి ఇంట్లో వాళ్లు చాలా ఎంజాయ్ చేశారు. నవ్వులు వెక్కిరింతలు అన్నీ జరిగాయి.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330